నిబంధనలకు ఉరి.. నోటీసులతో సరి

(మొదటిపేజీ తరువాయి)

ఏమాత్రం సెట్‌బ్యాక్‌లు లేవని, అసలే ఇరుకైన ఇందిరా నగర్ రోడ్డుపై ఇంత భారీ భవనంతో రోడ్డుమొత్తం ట్రాఫిక్ సమస్యలు ఉంటాయని పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ భవన నిర్మాణాన్ని ఆపేయాలంటూ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకొన్నారు.

– జూబ్లీహిల్స్ రోడ్ నం. 5 నుంచి అన్నపూర్ణ స్టూడియో మీదుగా బంజారాహిల్స్ రోడ్ నం. 2కు వెళ్లేరోడ్డులో రవికుమార్ యాదవ్ అనే వ్యక్తి 300 గజాల స్థలంలో సెల్లార్‌తో పాటు ఆరు అంతస్తుల భవనాన్ని ఆరునెలలుగా నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డుపై సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించడంతో పాటు కనీసం ఒక్క ఫ్లోర్‌కు కూడా అనుమతి తీసుకోకుండా ఆరంతస్తుల భవనం నిర్మిస్తున్న వ్యవహారంపై స్థానికులు ఫిర్యాదులు చేయగా నెలరోజుల కిందట నోటీసు జారీ చేసి వదిలిపెట్టారు.

– బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎన్‌బీటీనగర్ బస్తీలో సుమారు 20కి పైగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ప్రజావాణికి ఫిర్యాదులు వెళ్లాయి.

– జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని గాయత్రీ హిల్స్‌లో ప్రధాన రహదారిపై ఆరుచోట్ల అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు నోటీసుల పేరుతో కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

టౌన్ ప్లానింగ్.. షట్‌డౌన్!

(మొదటిపేజీ తరువాయి)

పట్టించుకోకపోవడం టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నది.

ఎస్‌టీఎఫ్ ఎక్కడ?

మున్సిపల్ చట్టం 2019లోని సెక్షన్ 178లో పొందుపరిచిన మార్గనిర్దేశక సూత్రాలను జోనల్ కమిషనర్లు బేఖాతరు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. టీఎస్ బీపాస్ చట్టంలోని 3(2)లో నియమావళి ప్రకారంగా జోనల్ పరిధిలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలకు జోనల్ కమిషనర్ నేతృత్వం వహించాలి. జోనల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన బాధ్యత తీసుకోవాలి. జీహెచ్ఎంసీకి గతంలో పనిచేసిన కమిషనర్ లోకేశ్‌కుమార్ టీఎస్ బీపాస్ చట్టం–2020లోని సెక్షన్ 28(1) ద్వారా సంక్రమించిన అధికారాలు, నియమాలు జీవో 200లోని సూత్రాలను అనుసరిస్తూ జోనల్ పరిధిలోని స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలను, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేస్తూ 2020 మార్చి 3న ఆరు జోన్లకు ఆరుగురు నోడల్ అధికారులు, 24 మందితో 12 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను, సర్కిళ్లలోని వార్డుల ప్రకారం 84 మంది న్యాక్ ఇంజినీర్లతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ టీంలు అక్రమ కట్టడాల కూల్చివేత, జరిమానాలు, సీజ్ చేయడం, పంచనామా వంటివి నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. కానీ ఎస్‌టీఎఫ్‌ల లక్ష్యాలు పక్కదారి పట్టాయి. అవినీతికి మరిగిన కొందరి నిర్వాకం వల్ల పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. దీనిపై కమిషనర్ ఇలంబర్తి దృష్టి సారించి 27 మంది న్యాక్ ఇంజినీర్లపై వేటు వేశారు. అక్రమ నిర్మాణాలు ఏ స్థాయిలో వెలుస్తున్నాయో, అవినీతి ఎంత జరుగుతున్నదో చెప్పేందుకు ఈ ఉదంతమే నిదర్శనంగా నిచలింది.

నిబంధనలు మచ్చుకు..

–స్థానిక అధికారులు ఆమోదించిన బిల్డింగ్ ప్లాన్‌ను సంబంధిత బిల్డర్ కన్‌స్ట్రక్షన్ సమయంలో డిస్ ప్లే చేయాలి. ఈ ప్లాన్ లేకుండా చేపట్టే నిర్మాణాలను నిలిపివేయాలి.

–నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు జరుగుతున్నట్టు కోర్టు దృష్టికి వస్తే వాటిని అపాలి. ఏ మాత్రం కనికరం చూపకూడదు. కారణాలు చూపి అక్రమ నిర్మాణాలకు అనుకూలంగా వ్యవహరించకూడదు

–బిల్డింగ్ ప్లాన్‌కు ఆమోదం తెలిపే సమయంలో సదరు బిల్డర్ నుంచి హామీ పత్రం తీసుకోవాలి. బిల్డింగ్ ఓసీ వచ్చాకనే కొనుగోలుదారులకు అప్పగిస్తామని ఆ హామీలో తెలపాలి. ఓసీ వచ్చాకనే జలమండలి, విద్యుత్తు, ఇతర శాఖలు సంబంధిత సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆదేశాన్ని ఉల్లంఘించినా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని న్యాయస్థానం పేర్కొన్నది.

PMR LAW COLLEGE
(PMR Education & Development Society)
(Affiliated to Osmania University and Approved by the Bar Council of India)

Recruitment Notification

Assistant Professors in Law for LLB 3YDC & LLM Courses: L.L.M with 55% and above

Faculty to teach prelaw subjects for BA LLB 5 YDC course: M.A (History), M.A (Pol. Science), M.A (English), M.A (Sociology), M.A (Economics), M.A (Psychology) with 55% and above preferably with LLB.

Interested candidates may apply along with the Resume & one set of Marks Memos & (1) photo within (15) days of Notification.

Address:Plot No.1, Saraswathi Nagar, L.B.Nagar, Hyderabad-74.
E-Mail: pmrlawcollege@gmail.com, Cell No. 9515371604.
Date: 01.05.2025 **Sd/- Secretary**

చెరువుల పరిరక్షణలో చిత్తశుద్ధి ఏదీ?

- అధికారులపై స్టాండింగ్ కమిటీ సభ్యుల గరంగరం
- ఏసీ గదుల్లో కూర్చొని అన్ని బాగున్నాయని రిపోర్టులు ఇవ్వడం కాదు
- 13 చెరువులతో పాటు అదనంగా చేర్చండి
- నీరి సంస్థకు ఇవ్వాలన్న ప్రతిపాదనను మరోసారి తిరస్కరించిన సభ్యులు
- వీధి లైట్ల నిర్వహణలోనూ అధికారుల పనితీరుపై అసంతృప్తి
- వాడీవేడిగా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం
- 9 అంశాలకు, రెండు టేబుల్ ఐటమ్‌లకు కమిటీ ఆమోదం

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు

సిటీబ్యూరో, మే 1(నమస్తే తెలంగాణ): చెరువుల పరిరక్షణలో జీహెచ్ఎంసీ అధికారుల వైఫల్యం మరోమారు తేటతెల్లమైంది. ఇప్పటికే న్యాయస్థానం మొట్టికాయ వేసినా చలనం లేకుండా వ్యవహరిస్తున్న అధికారులపై తాజాగా గురువారం మేయర్ అధ్యక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీ సభ్యులంతా అధికారుల పనితీరుపై మండిపడ్డారు. చెరువుల్లోకి మురుగునీరు రావడంలేదని ఎలా అంటారని, క్షేత్రస్థాయిలో సమస్య ఉంటే తప్పుడు నివేదికతో అంతా బాగున్నట్లు చూపించడం ఏ మాత్రం సరి కాదని సంబంధిత సీఈపై మేయర్, సభ్యులు మండిపడ్డారు. 13 చెరువులతో అదనంగా చెరువులను చేర్చి వచ్చే స్టాండింగ్ కమిటీ ముందుకు సమగ్ర వివరాలతో రావాలని సూచించింది. దీంతో రెండవ సారి చెరువుల పరిరక్షణపై ముందడుగు పడలేదు. వాస్తవంగా జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువులు మురికి కూపంగా మారడం, కబ్జాలతో ఉనికి ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో ఏకంగా 'గమన' స్వచ్ఛంద సంస్థ తరఫున దయాకర్ పిటిషనర్ వేయగా, దీనిపై సమగ్ర విచారణ చేపట్టిన న్యాయస్థానం జీహెచ్ఎంసీకి మొట్టికాయ వేస్తూనే 13 చెరువుల దయనీయస్థితిపై హైకోర్టు ఇద్దరు కోర్టు కమిషనర్ల కమిటీని నియమించి విచారణ జరిపించింది. న్యాయవాదులు ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి సభ్యులుగా నియమితులైన ఈ కమిటీ.. హస్మత్‌పేట బోయినిచెరువు, చందానగర్ గంగారం చెరువు, దుండిగల్ చిన్నదామెర చెరువు, మద్దెల కుంట చెరువు బైరామల్‌గూడ, నల్లగండ్ల చెరువు, పెద్ద చెరువు పీర్జాదిగూడ, అంబీర్ చెరువు కూకట్‌పల్లి, చిన్నరాయుని చెరువు అల్వాల్, దుర్గంచెరువు, ఉప్పల్ నల్లచెరువు, సున్నంచెరువులు పరిరక్షణకు దూరంగా ఉన్నాయని నిగ్గు తేల్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆయా 13 చెరువుల పరిరక్షణలో.. టెక్నికల్ కన్సల్టెంట్‌గా నీరి (జాతీయ పర్యావరణ, ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ)ని నియమించుకుని చెరువుల నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షలు జరపడంతోపాటు ఇరిగేషన్ సమన్వయంతో సంబంధిత చెరువుల ఆక్రమణకు గురి కాకుండా పక్కాగా పరిరక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. అందుకు రూ.55లక్షల ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఐతే స్టాండింగ్ కమిటీ సమావేశంలో అనుమతి తీసుకునేందుకు ఎజెండా అంశంగా పెట్టారు. చర్చ సందర్భంలో సంబంధిత ఎస్ఈ కోటేశ్వర రావు 13 చెరువులు పరిశుభ్రంగా ఉన్నాయని, సమీప ప్రాంతాల నుంచి సీవరేజీ(మురుగునీరు) రావడంలేదని చెప్పడంతో సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సభ్యులు ఈ ఎజెండాను మరోసారికి వాయిదా వేశారు. దీంతోపాటు ఎల్ఈడీ బోర్డు ప్రతిపాదనను తిరస్కరించారు. స్పోర్ట్స్ గ్రౌండ్‌లను అద్దెకు ఇచ్చే విషయంలో జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని, ప్రతిదీ స్టాండింగ్ కమిటీ దృష్టికి తీసుకువచ్చాకనే టెండర్లు పిలిచి అప్పగించాలని మేయర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

వాడివేడిగా సమావేశం

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం రెండవ స్టాండింగ్ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో వాడివేడిగా జరిగింది. జీహెచ్ఎంసీలో వివిధ రహదారుల విస్తరణకు కార్పొరేషన్ ద్వారా సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. కమిటీ సమావేశంలో 9 అంశాలు, రెండు టేబుల్ ఐటమ్‌లకు సభ్యులు ఆమోదించినట్లు మేయర్ తెలిపారు. స్టాండింగ్ కమిటీ పాలసీ నిర్ణయాల కమిటీ అని, జీహెచ్ఎంసీ ఆదాయ వనరుల పెంపుపై దృష్టి సారించాలని మేయర్ పేర్కొన్నారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు ఆయా విభాగాలకు సంబంధించిన టెండర్లు తదితర నిర్ణయాలన్నింటిని స్టాండింగ్ కమిటీలో ఆమోదం పొందిన తర్వాతే చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు బొంతు శ్రీదేవి, బానోతు సుజాత, సయ్యద్ మిన్హాజుద్దీన్, అబ్దుల్ వాహెబ్, పర్వీన్ సుల్తానా, డా.ఆయేషా హుమేరా, మహ్మద్ సలీం, బాతా జబీన్, మహలక్ష్మి రామన్ గౌడ్, మహ్మద్ గౌస్ ఉద్దీన్, సీఎన్ రెడ్డి, ఎండీ బాబాఫసియుద్దీన్, వి.జగదీశ్వర్ గౌడ్, బూరుగడ్డ పుష్ప,అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, యాదగిరి రావు, సుభద్రదేవి, అలివేలు మంగ తాయారు, నళిని పద్మావతి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, హేమంత్ బోర్కడే, రవికిరణ్, వెంకన్న, సీసీపీ శ్రీనివాస్, సీఈలు రత్నాకర్, భాస్కర్‌రెడ్డి, చీఫ్ ఇంజినీర్ కోటేశ్వరరావు, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్‌రెడ్డి, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో ఆమోదించినవి

–గోపన్‌పల్లిలో రాంకీ ఫౌండేషన్‌కు సీఎస్ఆర్ కింద అన్ని సౌకర్యాలతో జంతు సంరక్షణ కేంద్రం నిర్మాణం, ఇప్పటికే కేటాయించిన 4,350 గజాల స్థలాన్ని ఆల్ ఫర్ యానిమల్స్ ఫౌండేషన్‌కు వారి నిధులతో పరికరాలను అమర్చడం, వైద్యసదుపాయాల నిర్వహణకు అనుమతిస్తూ కమిటీ ఆమోదం.

– కృష్ణా ఫేజ్–2లో బండ్లగూడ క్రాస్‌రోడ్ నఫీస్ గార్డెన్ ఫంక్షన్‌హాల్ నుంచి రాయల్‌స్టీల్ ట్రేడర్స్ వరకు పైప్‌లైన్ మార్చుట, బండ్లగూడ హౌసింగ్ కాలనీ నుంచి ఎర్రగుంట వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణం, యుటిలిటీ మార్చడానికి రూ.2.12 కోట్లకు మంజూరుకు కమిటీ ఆమోదం.

– డబీర్‌పుర పోలీస్‌స్టేషన్ నుంచి నాగబౌలి జంక్షన్ వరకు ప్రతిపాదిత 40 అడుగుల రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డుకు రూ.5.10 కోట్లు మంజూరుకు కార్పొరేషన్‌కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

– రోడ్డు నం.36 వద్ద సుమారు 4వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో బాంబో పార్కు అభివృద్ధి, నిర్వహణ, 5373 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ పార్కును సీఎస్ఆర్ కింద అభివృద్ధి, నిర్వహణకు అపోలో హాస్పిటల్‌కి మూడేండ్ల కాలానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎంఓయూ చేసేందుకు కమిటీ ఆమోదం.

– రోడ్ డెవలప్‌మెంట్‌కు తోపుఖానా మజీద్ నుంచి ఉస్మాన్‌గంజ్ వరకు ప్రతిపాదిత 18 మీటర్ల రోడ్డు వెడల్పునకు 43 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్‌కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

– గోషామహల్ నుంచి ఉస్మాన్‌గంజ్ వరకు ర్రహదారి విస్తరణకు 19 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్‌కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

– పోలీస్‌ల్యాండ్ నార్త్ వెస్ట్ కార్నర్ నుంచి దారుసలాం రహదారి వరకు, మాలకుంట రోడ్డు నుంచి ఓల్డ్ తోపుఖానా రోడ్ వరకు విస్తరణకు 112 ఆస్తుల సేకరణకు కార్పొరేషన్‌కు కమిటీ ఆమోదం.

– బొడెకి కబార్ నుంచి బేగంబజార్ వరకు 12 మీటర్లు, 18 మీటర్ల రహదారి విస్తరణకు, రహదారి వెడల్పును 12 మీటర్ల నుంచి 18 మీటర్లకు, 200 మీటర్ల పొడవు పెంచుటకు 95ఆస్తుల సేకరణకు కార్పొరేషన్‌కు సిఫార్సు చేస్తూ కమిటీ ఆమోదం.

– ఖాజాగూడ జంక్షన్, ఐటీ జంక్షన్, సైబరాబాద్ సీపీ ఆఫీస్ గచ్చిబౌలి వరకు 215 అడుగుల రహదారి విస్తరణ, అభివృద్ధి చేయడం, ఈ జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైవర్లు, గ్రేడ్ సపరేటర్ల నిర్మాణం, అంజయ్యనగర్ నుంచి రాంకీ టవర్ రోడ్డు వరకు 150 అడుగల రహదారి విస్తరణ అభివృద్ధికి రూ. 749 కోట్ల ప్రాజెక్ట్‌కు ఈపీసీ కింద టెండర్లు పిలవడానికి కార్పొరేషన్ ఆమోదం.

– రూ.2.95 కోట్లతో సికింద్రాబాద్ సర్కిల్ బౌద్ధ నగర్‌లో సీసీ రోడ్డు పునరుద్ధరణతోపాటు రోడ్డుకు ఇరువైపులా బాక్స్ డ్రెయిన్ పునరుద్ధరణ పనులు, సెయింట్ అల్బాన్స్ స్కూల్ వద్ద ఆర్‌సీసీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి కమిటీ ఆమోదం.

– ఈఈఎస్ఎల్ ఏజెన్సీ ఎల్ఈడీ స్ట్రీట్ లైటింగ్ నిర్వహణ కాంట్రాక్టు ఏప్రిల్ 30తో పూర్తయినందున, కొత్త ఏజెన్సీ ఫైనలైజ్ అయ్యే వరకు ఈఈఎస్ఎల్ ఏజెన్సీ స్ట్రీట్ లైటింగ్‌కు కమిటీ ఆమోదం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-325317

OLD AGE HOME



★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552.
NT-336465

TOURS & TRAVELS



★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578.
NT-325311

HOUSE FOR SALE



★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745.
NT-325253

PLOT FOR SALE



★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877.
NT-336360

★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/– మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

★యాదాద్రి దగ్గరలో DTCP & RERA Approved విల్లా ప్లాట్లలో నెలకు 12,000/– రూపాయల EMI కట్టి, 50 నెలల్లో ప్లాట్‌ను మీ సొంతం చేసుకోండి... Ph: 6304274859.
NT-325315

FOR RENT

★Commercial Space for Rent: 1600 Sft., Semi-Furnished with Parking @ KPHB Road 1, above Dominos. 8885774274.
NT-9529

LEASE / SALE

★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295.
NT-336482

LEASE / RENT

★అత్తాపూర్ ప్రాంతంలో పెట్రోల్ బంక్ కోసం 40 నుండి 100 అడుగుల మెయిన్ రోడ్‌కు 90 అడుగుల రోడ్ ఫేసింగ్‌తో 1000 చ.గజాల స్థలం కావలెను. Ph: 9000411234.
NT-336443

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602.
NT-330861

★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883.
NT-325306

★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777.
NT-325308

★గార్డెన్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 20 వేలు, Qly: ఇంటర్–డిగ్రీ, ఫ్రీ భోజనం+వసతి కలదు. డ్రీమ్ వ్యాలీ రిసార్ట్, బాకారం, చిలుకూరు బాలాజీ టెంపుల్, Hyd. (Send CV వాట్సాప్). 9000609609.
NT-336440

★VSSA NGOలో పని చేయుటకు కౌన్సిలర్స్ MA సోషియాలజీ/MSW/GNM 17200 & ఫీల్డ్ స్టాఫ్ టెన్త్ పాస్/ఫెయిల్ 12000 Male & Female కావలెను. Ph: 8978979782, 7569586509, vssahyd@gmail.com
NT-330889

CHANGE OF NAME

★I, UMA SHANKAR SAMISHETTY, S/o. Kondaiah Samishetty, H.No. 1-9-52/B/1, Ram Nagar, Hyderabad, Telangana-500 020. Changed My Name as UMA SHANKER SAMISHETTY, S/o. Kondaiah Samishetty.
NT-329146

★I, SANGEETA KULAKARNI, W/o. Ashwath Kulkarni, R/o. 302, Venkat Sudarshan Apartments, Ameerpet, Hyderabad-16. Changed My Name as SANGEETA KULKARNI.
NT-336488

★I, PINNINTI RATNAKAR REDDY, S/o. Late Pinninti Malla Reddy, R/o. Q.No. C-57, Vittal Nagar, Godavarikhani, Ramagundam (M), Karimnagar, TG-505 214, has Changed My Name from RATHANAKERREDDY to PINNINTI RATNAKAR REDDY. Hence, both Names RATHANAKERREDDY & PINNINTI RATNAKAR REDDY belongs to one and same person i.e., Myself.
NT-325212

★I, KASARLA VENKATA SATYA REKHA, W/o. Ballari Nallari Nanda Kishore, R/o. 1-2/4/1, Plot No. 61, SBH Colony, Mohan Nagar, Kothapet, Hyd., hereby inform that My Child Name wrongly entered as B.N. YESHASWINI in Birth Records. Correct Name is BALLARI NALLARI YESHASWINI.
NT-336449

LOST

★I, PUVVULA VENKATESWARA SARADHY, S/o. P.Narasimha Rao, R/o. H.No. 4426, New MIG Phase-II, Vidyuth Nagar, BHEL, Sangareddy, TG-502 032. I Lost the Sale Deed vide Document No. 1264/2007 & Release Deed vide Document No. 165/2009, while House shifting from BHEL to Nallagandla. Ph: 9866128789.
NT-336488

★I, PADERU DHARMESH, S/o. Late Paderu Narayana, R/o. H.No. 963, Kalasiguda, Bollarum, Secunderabad, Telangana-500 010, have Lost My Original Sale Deed vide Doct. No. 422/1968, SRO Secunderabad, while travelling by City Bus form Bollarum to Secunderabad. If anybody found, please Call: 9030331110.
NT-325316

★I, Mr. NARSING RAO [illegible], S/o. Lakshmi Narasimham, Aged about 45 years, Residing at H.No. 5-44, Ippagunta (V), Ponnaluru (M), Prakasam (D), Andhra Pradesh-523 109, while travelling in Gandhamguda area I have Lost My Original Link Document bearing Sale Deed Document No. 1443/2014, Registered on Dt: 29/01/2014 at Hyderabad. If found, Call: +91 9705494992.
NT-330888

★I, MARAM REDDY ANAHA REDDY, D/o. Maramreddy Haricharan, R/o. Villa No. 81, Isthana Villas, Rangareddy, Telangana have Lost My Oold Original Passport No. L8720763 lost while travelling from Kokapet to Narsingi. If anyone found, pls. Cont.: 9848126230.
NT-325316

★I, AKULA LAXMI, W/o. Akula Krishna Murthy, R/o. Plot No. 119, 2 Floor, Swaroop Nagar, Uppal, Hyderabad-500 039. I have Lost My Original Partition Deed Document No. 10828/2018, while traveling from Narapally SRO to Boduppal. If any found, please Call: 9849282716.
NT-325318

★I, RAHUL SHANDILYA MARAMRAJU, S/o. Venkata Phani Raj Kumar Maramraju, R/o. H.No. 17-1-383/75, Amrutha Apartments, F.No. 501, Vinay Nagar Colony, Saidabad, Hyd-500 059, T.S. I have Lost My Original Passport bearing No. E8091445, File No. HYD00330104, Issued on 18 March, 2004. If anybody found, Call: 9346215719.
NT-336444

★I, KOTHA SANDEEP REDDY, S/o. Kotha Prabhakar Reddy, R/o. Sy.No. 70, Malkram (V), Shamshabad (M), R.R. Dist., T.G-501 218. That I Lost My Original Registered Gift Deed Doct. No. 3348/2017, Dt: 30-06-2017, Lost on: 19-04-2025 at Shamshabad Bus Stop area. If any found, please Contact: 9701000048.
NT-325212

★I, SHEIK GOUSEUDDIN, S/o. Sheik Zameeruddin, R/o. Flat No. 1301, Tower-1, 30th Floor, Goldenmile Road, Kokapet (V), R.R., have Lost My Passport bearing No. S6444360 and File no. HY3061523491718, while travelling from Manikonda to Narsingi Circle on 27/04/2025. Anybody found, pls. Contact: 9951039913.
NT-336450

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అధిక రాబడి పేరుతో రూ.9కోట్లు వసూళ్లు

కొండపల్లి డైరీఫామ్ నిర్వాహకులు అరెస్ట్

సిటీబ్యూరో, మే 1 (నమస్తే తెలంగాణ): తమ డైరీఫామ్‌లో పెట్టుబడి పెడితే అధిక రాబడి ఇస్తామంటూ అమాయక జనాలను నమ్మించి, వారి నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసగించిన ఇద్దరు కొండపల్లి డైరీఫామ్ నిర్వాహకులను సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈఓడబ్ల్యూ డీసీపీ కె.ప్రసాద్ కథనం ప్రకారం...కోకాపేట ప్రాంతానికి చెందిన వేముల సుబ్బారావు, వేముల కుమారిలు మరో వ్యక్తితో కలిసి 2022 జూన్‌లో కొన్ని దినపత్రికల్లో 'బిజినెస్ ఆఫర్' పేరుతో ప్రకటనలు ఇచ్చారు. గత 16 ఏండ్లుగా మంచి లాభాలతో నడుస్తున్న డైరీఫామ్‌లో పెట్టుబడి పెడితే మంచి రాబడి ఉంటుందంటూ జనాన్ని ఆకర్షించారు. నెలకు రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు రాబడి వస్తుందని నమ్మబలికారు. ఆకర్శితులైన పలువురు పెట్టుబడిదారులు ముందుకు వచ్చి లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. నిందితులు చూపించిన డైరీఫామ్, అందులోని పశువులు, పాల ప్రాసెసింగ్ యూనిట్‌ను చూసి నమ్మకం పెంచుకున్న పెట్టుబడిదారులు ఇతరులకు కూడా చెప్పడంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 41మంది నిందితుల వద్ద రూ.9కోట్ల వరకు పెట్టుబడిగా పెట్టారు. తీరా రోజులు గడుస్తున్నా రాబడి ఇవ్వకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు డైరీ ఫామ్ నిర్వాహకులైన వేముల సుబ్బారావు, కుమారిలను గురువారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు నేరమా?

మల్కాజిగిరి, మే 1: బడుగు, పేద అనగారిన ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం నేరమా? అని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా కిశోర్ అన్నారు. గురువారం వెంకటాపురం డివిజన్ ఖానాదిగూడలో గత వారం రోజుల కిందట స్థానికులు బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీనికి బీఆర్ఎస్ నాయకుడు అనిల్‌కిశోర్ కారణమని అల్వాల్ డీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు అనిల్‌కిశోర్‌ను పిలిచి నోటీసులు జారీ చేశారు. కార్పొరేటర్ సబితా కిశోర్ మాట్లాడుతూ.. అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే దళిత, పేద బడుగు వర్గాలతో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.

బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

సిటీబ్యూరో, మే 1(నమస్తే తెలంగాణ): క్రికెట్ బెట్టింగ్ డెన్‌పై దాడి చేసిన ముగ్గురి ముఠాను టాస్క్‌ఫోర్స్, సెంట్రల్‌జోన్ బృందం అరెస్ట్ చేసింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. దోమలగూడ పీఎస్ పరిధిలోని హిమాయత్‌నగర్ స్ట్రీట్ నంబర్–8లోని పవాని లింగయ్య అపార్ట్‌మెంట్‌లో బుకీ శ్రీరాజ్‌బూబ్, సబ్ బుకీ సాయినాథ్, పంటర్ రేగళ్ల గోపీనాథ్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. సాయినాథ్, గోపీనాథ్‌కు రాజ్ బూబ్ 20శాతం కమీషన్ ఇచ్చి ఏజెంట్లుగా నియమించుకున్నాడు. విదేశాల ఏజెంట్ల ద్వారా బెట్టింగ్ యాప్, దాని పాస్‌వర్డ్ కొనుగోలు చేశాడు. దీని ద్వారా మ్యాచ్, ఓవర్, బంతికి ఒక్కో రేట్‌ను ఫిక్స్ చేసి బెట్టింగ్‌కు పాల్పడుతున్నాడు. నడిపించడానికి ఓ అపార్ట్‌మెంట్‌లో ఓ డెన్ ఏర్పాటు చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం..గురువారం ఆ అపార్ట్‌మెంట్‌పై పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. రూ.1.2లక్షల నగదు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను దోమలగూడ పీఎస్‌కు తరలించారు. సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్,సబ్‌ఇన్‌స్పెక్టర్,టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీతేజ్ కోలుకుంటున్నాడు..

పుష్ప–2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడ్డ శ్రీతేజ్ కోలుకుంటున్నట్లు తండ్రి భాస్కర్ తెలిపారు. వైద్యుల సూచనలతో ప్రస్తుతం రీహాబిలిటేషన్ సెంటర్‌కు తీసుకొచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. గతంతో పోలిస్తే ఆరోగ్యం 10–15శాతం మెరుగైందని, ఫిజియోథెరఫీ చేస్తే నరాలు రిలీఫ్ అయ్యి స్పందించే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు సూచించినట్లు ఆయన తెలిపారు. అల్లు అర్జున్ ఇచ్చిన హామీ మేరకు పిల్లల పేరుతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లు పేర్కొన్నారు.

నక్కవాగును నలిపేస్తున్నరు!

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో వందల ఫీట్ల వెడల్పుతో ఉండాల్సిన నక్క వాగు మట్టి పోయడంతో కుంచించుకుపోతున్నది. తద్వారా వర్షాకాలంలో పెద్ద ఎత్తున వరద దిగువకు పోయే మార్గం లేక జనావాసాలకు పోటెత్తే ప్రమాదమున్నది. వాస్తవానికి నక్కవాగు దగ్గర నిత్యం వాహనాలతో మట్టిపోసి ప్లాట్లుగా మారుస్తున్న వైనం అందరి కండ్ల ముందే జరుగుతుంది. దీంతో అధికారులకు గతంలో ఫిర్యాదులు అందడంతో పాటు వారి అవగాహనలోనూ ఈ కబ్జాపర్వం ఉన్నట్లు తెలిసింది. కానీ అటు రెవిన్యూ, ఇటు నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు. తద్వారా రియల్టర్లు ఇప్పుడు వాటిని ప్లాట్లుగా మార్చి విక్రయిస్తారు. అమాయకులు వాటిని కొనుగోలు చేసి.. ఎలాగోలా ఇండ్లు నిర్మించుకున్న తర్వాత తిరిగి ఆక్రమణ లంటూ ఇదే అధికారగణం బుల్డోజర్లతో విరుచుకుపడి కూల్చివేస్తారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బిల్డింగ్ మెటీరియల్ దొంగల అరెస్ట్

మియాపూర్, మే 1: మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ భవన నిర్మాణాల వద్ద విలువైన సామగ్రి దొంగతనం చేస్తున్న ఏడుగురు నిందితుల(ముఠా)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం మియాపూర్ పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్‌కుమార్ కేసు వివరాలు వెల్లడించారు. సైదాబాద్‌లోని సింగరేణి కాలనీకి చెందిన మూడవ పద్మ(35), నేనావత్ విజయ దధి, బిల్లావత్ లక్ష్మి(40), నినావత్ అమృత(25), సభావత్ సునీత(28), వదిత్య అనిత(22), నినావత్ చందర్(26)లు ఓ ముఠాగా ఏర్పడి భారీ భవన నిర్మాణ సముదాయాల వద్ద విలువైన వస్తువులు సెంట్రింగ్ సామగ్రి రాత్రివేళలో దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఈ క్రమంలో మియాపూర్‌లోని ఓ భారీ నిర్మాణ సంస్థ వద్ద గత నెల 19వ తేదీన అర్ధరాత్రి సెంట్రింగ్ దొంగతనాలకు పాల్పడ్డారు. అక్కడ నిర్మాణ యజమాని మరుసటి రోజు ఉదయం భవనం వద్దకు వెళ్లి చూడగా.. అల్యూమినియం సెంట్రింగ్ సామగ్రి కనిపించలేదు. ఏడు లక్షల విలువజేసే అల్యూమినియం సెంట్రింగ్ సామగ్రి కనిపించకపోవడంతో యజమాని 20వ తేదీన మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సమీపంలో సీసీ కెమెరాలను పరిశీలించగా.. మహిళలు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. దీంతో పద్మ, విజయ లక్ష్మి, అమృత, సునీత, ఆటో డ్రైవర్ చందర్‌లను గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా.. భవన నిర్మాణాల వద్ద విలువైన వస్తువులు, సెంట్రింగ్ సామగ్రిని దొంగతనానికి పాల్పడింది తామేనని అంగీకరించారు. దీంతో మియాపూర్ పోలీసులు వారి వద్ద నుంచి రూ.7లక్షల అల్యూమినియం సెంట్రింగ్ సామన్లు స్వాధీనం చేసుకుని దొంగతనాలకు ఉపయోగిస్తున్న రెండు ఆటోలను స్వాధీనం చేసుకుని ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



లాల్ దర్వాజా మోడ్ వద్ద బిఆర్ఎస్ దిమ్మెను, జెండాను తొలగించిన దుండగులు

బీఆర్ఎస్ జెండా, దిమ్మె కూల్చివేత

చార్మినార్, మే 1: లాల్ దర్వాజా మోడ్ వద్ద నెలకొల్పిన బీఆర్ఎస్ జెండా దిమ్మెను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కూల్చి వేశారని మొఘల్‌పుర డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల రాధాకృష్ణ మొఘల్‌పుర పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు బీఆర్ఎస్ జెండాను తొలగించి దిమ్మెను ధ్వంసం చేశారాని విచారం వ్యక్తం చేశారు. 2009లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెను రాజకీయకక్ష సాధింపులోనే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పరోక్ష దాడి చేశారని వాపోయారు. దుండగులు జెండాతోపాటు ఐరన్ పైపును పాడు చేశారని తెలిపారు. దిమ్మెను తొలగించిన వారిని గుర్తించి తగు చర్య తీసుకోవాలని మొగల్‌పుర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రాధాకృష్ణ తెలిపారు.

నకిలీ సిమ్‌కార్డుల మోసగాడి అరెస్ట్

తప్పుడు ప్రకటనలతో వినియోగదారులకు టోకరా

బంజారాహిల్స్/సిటీబ్యూరో, మే 1(నమస్తే తెలంగాణ): ప్రముఖ మొబైల్ ఫోన్ కంపెనీల ప్రకటనలను కాపీ చేసి వినియోగదారులను మోసం చేస్తున్న ఓ వ్యక్తిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఏపీలోని తాడేపల్లిగూడేనికి చెందిన మున్వర్ భాషా సిమ్‌కార్డు ప్రమోటర్, ఫీల్డ్‌సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. తనకిచ్చిన సిమ్‌లను తప్పుడు చిరునామాలతో దుర్వినియోగం చేస్తూ మ్యూల్ సిమ్‌కార్డులుగా మారుస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నాడు. ఈక్రమంలోనే ఓఎల్ఎక్స్ వినియోగదారులను టార్గెట్ చేసుకుని యాపిల్ వంటి కంపెనీల ప్రకటనల కంటెంట్‌ను కాపీ చేసి తన సొంత ప్రకటనలుగా మారుస్తున్నాడు. దీంతో వినియోగదారులు వాటిని నమ్మి పెద్దమొత్తంలో డబ్బు పోగొట్టుకుంటున్నారు. ఈ వ్యవహారంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు వేర్వేరు ఫోన్ నంబర్‌లను ఉపయోగించి మున్వర్ 14 కేసుల్లో అక్రమాలకు పాల్పడ్డాడు. సైబర్ సెల్, వెస్ట్ జోన్ సాయంతో బంజారాహిల్స్ పోలీసులు అతడిని గురువారం అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదనపు కట్నం తేవాలని భార్యను గెంటివేసిన భర్త

భర్త ఇంటి ముందు భార్య, మహిళల నిరసన

అదనపు కట్నం తేవాలని గెంటివేసిన భర్త ఇంటి ముందు, మహిళా సామాజిక కార్యకర్తలతో నిరసన వ్యక్తం చేస్తున్న భార్య అనూష

మలక్‌పేట, మే 1: వరకట్నంగా తెచ్చిన ఆస్తులన్నింటినీ అమ్మేసి, అదనపు కట్నం తేవాలని భర్త, అత్త, తనను ఇంటి నుంచి గెంటి వేశారని, తనకు న్యాయం చేకూర్చాలని కోరుతూ సామాజిక కార్యకర్తలతో కలిసి భర్త ఇంటి ముందు భార్య ఆందోళనకు దిగిన సంఘటన మూసారాంబాగ్‌లోని శాలివాహననగర్‌లో చోటుచేసుకున్నది. ఉప్పుగూడకు చెందిన యువతి అనూష వివాహం మూసారాంబాగ్ శాలివాహననగర్‌కు చెందిన వినయ్‌కుమార్‌రావుతో 2018లో జరిగింది. రెండేళ్లపాటు వారి వైవాహిక జీవితం సాఫీగానే సాగింది. 2020లో వీరికి అంగవైకల్యం కలిగిన కుమారుడు జన్మించాడు. దీంతో పెండ్లి సమయంలో తాను కట్నంగా తెచ్చిన ఆస్తులన్నింటినీ 2022లో అమ్మేసిన వినయ్‌కుమార్ అదనపు కట్నం కోసం తనను వేధించడం మొదలుపెట్టాడు. అతడి వేధింపులకు అతడి తల్లి(అత్త)కూడా తోడైంది. ఇద్దరూ వేధించి ఇంటి నుంచి గెంటివేశారని, అంగవైకల్యం కలిగిన తన కుమారుడిని కూడా వారి వద్దే ఉంచుకున్న వినయ్‌కుమార్ తనను ఇంట్లోకి రానీయ్యకపోవడంతో తాను మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. అక్కడ కూడా న్యాయం జరగలేదని, కోర్టును ఆశ్రయించగా..కోర్టులో కాలయాపన తప్ప, న్యాయం జరగలేదని ఆమె తెలిపారు. వికలాంగుడైన తన కుమారుడిని తనకు చూపించడంలేదని, పైపెచ్చు తనపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆమె మీడియాతో వాపోయారు. వికలాంగుడైన తన కుమారుడి చికిత్సకు నెలకు రూ. 25 వేలు ఖర్చు అవుతాయని, తన కుమారుడిని చూపించకుండా దాస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళకు న్యాయం చేయాలని మహిళా సామాజిక కార్యకర్తలు ఈ సందర్భంగా అన్నారు. బాధిత మహిళ ఆందోళనకు తాము మద్దతుగా నిలువడం జరిగిందని మహిళా సామాజిక కార్యకర్త ఇందిర తెలిపారు.